క్లుప్తంగా

'ఫ్యామిలీ ఫిజీషియన్'తో ఇంటికే వైద్యం



వైద్య చికిత్స అందిస్తున్న డాక్టర్ జ్యోతిర్మయి

తాడిమర్రి: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో ఇంటివద్దకే వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ జ్యోతిర్మయి అన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె 104 వాహన సిబ్బంది, వైద్య సిబ్బందితో కలసి మండలంలోని పుల్లంపల్లిలో గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులకు బీపీ, షుగర్, రక్త, మూత్ర పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె సిబ్బందితో కలసి గ్రామంలోని ఇంటింటా పర్యటించి జబ్బుచేసి మంచం పట్టిన రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

విరాళం అందజేత

తలుపుల: గుండువారిపల్లికి చెందిన ఎం. నరేష్ ఆర్డీటీ సంస్థ చేపట్టిన 'స్పందించు సాయం అందించు' కార్యక్రమానికి రూ.50 వేల విరాళం అందించినట్లు ఏటీఎల్ లక్ష్మన్న సోమవారం తెలిపారు. అనాథ పిల్లల చదువుల కోసం విరాళం అందించిన నరేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

21న యోగా దినోత్సవం

ధర్మవరం అర్బన్: పట్టణంలో ఈనెల 21న నిర్వహిస్తున్న 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ధర్మవరం యోగ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానిక యోగ కేంద్రంలో సోమవారం యోగాసనాలు చేశారు. యోగ దినోత్సవాన్ని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు నిర్వహించనున్నామని తెలిపారు.

సంక్షేమ పథకాలు వర్తింపజేయండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ అంజలి

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు వర్తింపజేయాలని వలంటీర్లను ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి ఈఓఆర్డీ అశోక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కదిరి' సర్వేయర్‌గా ప్రభంజన్‌రెడ్డి



కదిరి అర్బన్: కదిరి మండల సర్వేయర్‌గా ప్రభంజన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆర్డీఓ రాఘవేంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

'జీవానంద'పై ఫిర్యాదు



ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

ధర్మవరం: పట్టణంలోని జీవానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్‌యుఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిక్కిలి మహేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ తిప్పే నాయక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్‌యుఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిక్కిలి మహేష్ మాట్లాడుతూ జీవానంద పాఠశాలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటించడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్, మహేష్, రాకేష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు

బత్తలపల్లి: మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోట్లమర్రి గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు బత్తలపల్లి నుంచి స్వగ్రామానికి వెళ్లేందుకు రోడ్డుపై ఉన్నాడు. ఇదే సమయంలో కారు వచ్చి ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు ఆపకుండా వెళ్లిపోయింది.

ప్రగతి పథంలో 'పుట్టపర్తి'

- జిల్లా కేంద్రం ఘనత మాదే
- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



బుక్కపట్నంలో ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తిని జిల్లాకేంద్రం చేసి ఎన్నో ఏళ్ల కల నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం బుక్కపట్నంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుక్కపట్నం, కొత్తచెరువు ప్రాంతాలు జిల్లా కేంద్రంలో అంతర్భాగంగా ఉంటాయన్నారు. 342 జాతీయ రహదారి మంజూరు కావడంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు పార్టీలకు, కులాలకు అతీతంగా అందించామన్నారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందని కుటుంబమే లేదని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు సచివాలయాల ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. అంతకుముందు స్థానిక నాయకుడు ఎంకే లక్ష్మీనారాయణ నిర్మించిన షిర్డీ సాయి, దత్తాత్రేయ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి, వైస్ సర్పంచ్ గౌరమ్మ, వైఎస్సార్‌సీ జిల్లా యూత్ నాయకుడు గోవర్దన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతి, ఎంపీటీసీ పద్మావతి, జిల్లా నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్యవంతం మారుతి, మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, కో–ఆప్షన్ సభ్యుడు యూసఫ్, మండల మైనార్టీ కమిటీ అధ్యక్షుడు కదీర్, మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేశప్ప, రామమోహన్, పతంజలి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తల్లం మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నేత, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మహేశ్, ఓబిలేసు, నాగభూషణ, రంగారెడ్డి, పెయింట్ వెంకటేష్, నారాయణస్వామి ఉన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

ప్రభుత్వం పేదలకు వేల ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలకు పెద్ద ఎత్తున సహకారం అందిస్తోందని, ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించటంలో గ్రామ సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం ఆయన బుక్కపట్నం షాదీఖానాలో హౌసింగ్‌కు మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నిర్లక్ష్యంగా ఉన్న సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులును ఆదేశించారు. ఇంటి బిల్లుల మంజూరు కోసం లంచాలడిగితే తీవ్ర పరిణామాలుంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

వైఎస్సార్ సీపీ పేదల పార్టీ



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి: 'వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల కోసమే పుట్టింది. కానీ తెలుగుదేశం పార్టీ అలా కాదు. అది పెత్తందార్ల పార్టీ' అని కదిరి ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే పట్టణంలోని 25వ వార్డులో పర్యటించారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఏ నాయకుడి సిఫారసు లేకుండానే ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చాలా మంది అభిప్రాయపడ్డారు. అంతకు మునుపు మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాదిక్, వైఎస్సార్‌సీపీ నేత పరికి షామీర్‌లు వలీసాబ్ రోడ్‌లో గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు మరోసారి మోసగించాలని అబద్ధపు హామీలతో ప్రజల ముందుకొస్తున్నారన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో సీఎంగా ఉన్న కాలంలో ప్రజలకు ఏం ఒరగబెట్టారంటూ చంద్రబాబును నిలదీయాలని సూచించారు. జగన్ పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలు సంతోషంగా ఉన్నాయని, మళ్లీ జగనన్ననే గెలిపించుకుంటామని ప్రజలంతా ముక్తకంఠంతో తెలియజేయాలని కోరారు. కదిరి నియోజకవర్గం ఈ నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని, గతంలో ఎన్నడూ ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదని గర్వంగా చెబుతామన్నారు. ఎల్లో మీడియాలో రాసే తప్పుడు కథనాలను నమ్మొద్దని కోరారు. ఉద్యోగులకు సైతం ఇది ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

'జగనన్న సురక్ష'తో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న తహసీల్దార్ నాగేంద్ర

ముదిగుబ్బ: ప్రజా సమస్యలను సంతృప్త స్థాయిలో పరిష్కరించడం, అర్హులందరికీ పథకాలను అందించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. జులై 1 నుంచి జరగనున్న పథకం విధివిధానాలపై సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సేవలలో సంక్షేమ పథకాలు కానీ, ఇతర సర్టిఫికెట్లు కాని అర్హులైనప్పటికి సరైన సమయంలో లబ్ధి పొందలేక పోయిన వారిని వలంటీర్ల ద్వారా గుర్తించి తక్షణమే పరిష్కరించడం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేద్దాం

పుట్టపర్తి అర్బన్: త్వరలో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పుట్టపర్తి మండలంలో ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి, డీటీ నరసింహులు ఒక టీంగాను, తహసీల్దార్ నవీన్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమణారెడ్డి మరో టీంగా ఏర్పడి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నట్లు చెప్పారు.

ఉపాధిహామీలో అక్రమాలకు తావివ్వొద్దు

కనగానపల్లి: జాతీయ ఉపాధిహామీ పథకంలో అవినీతి, అక్రమాలకు తావివ్వరాదని సీఆర్‌డీపీ స్టేట్ మానిటరింగ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని దాదులూరులో ఉపాధిహామీ పనులు పరిశీలించారు. గ్రామంలో సిబ్బంది ఎవరూ కూలీలతో డబ్బులు తీసుకోలేదని, సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని గ్రామస్తులు, కూలీలు అధికారులకు తెలిపారు. అనంతరం మండల కేంద్రం కనగానపల్లిలో మండల స్థాయి అధికారులతో సీఆర్‌డీపీ అధికారులు సమావేశమై చర్చించారు. అక్రమాలకు పాల్పడిన వారికి మెమోలు జారీ చేయాలని ఎంపీడీఓ అలివేలమ్మ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఉపాధిహామీ జిల్లా అంబుడ్సుమెన్ మధుసూదన్, ఏపీఓ వెంకటేష్‌నాయక్, ఎస్‌ఆర్‌పీలు, డీఆర్‌పీలు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

తనకల్లు: స్థానిక చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు తమకు బకాయిలను చెల్లించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ పూల నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. 9 నెలల జీతాలు రావాల్సి ఉందన్నారు. కార్మికులు ఆంజినేయులు, శ్రీనివాసులు, రామాంజినేయులు, శాంతప్ప, చిన్న నరసింహులు తదితరులున్నారు.

పశు బీమా చేయించండి

నల్లమాడ: పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ శ్రీహరినాయక్ సూచించారు. పాడి ఆవులకు రూ. 30 వేల బీమా చేయిస్తే ప్రీమియం కింద రైతు రూ. 400 చెల్లించాల్సి ఉందన్నారు. ఎద్దులకు రూ. 200 ప్రీమియంగా చెల్లించాలన్నారు. రేషన్‌కార్డు లేని రైతులైతే రూ. 30 వేల బీమా పాలసీకి రూ. వెయ్యి, రూ. 15 వేల పాలసీకి రూ. 500 ప్రీమియం చెల్లించాల్సి ఉందన్నారు. వివరాలకు పశువైద్యశాలల్లో సంప్రదించాలని సూచించారు.

నీట్ ర్యాంకరుకు సన్మానం

కదిరి అర్బన్: నీట్–2023 ఫలితాల్లో సత్తా చాటిన కదిరికి చెందిన జ్యోతిలాల్ చౌహాన్‌ను సోమవారం ఆల్‌ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా సన్మానించారు. అలాగే ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన ఉపాధ్యాయుడు అనిల్ నాయక్ కుమారుడు మహేష్‌నాయక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు బంజారా సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం

కదిరి టౌన్: పట్టణంలోని ఇక్బాల్ సర్కిల్‌లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ఎస్. షాన్‌వాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు నాగభూషణం, ఇమ్రాన్, అమీర్ సాబ్, పవన్‌కుమార్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సౌకర్యవంతంగా పనులు



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, నాయకులు

ప్రశాంతి నిలయం: పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని చైర్మన్ తుంగా ఓబులపతి పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నూతనంగా రూ.11 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు చైర్మన్ ఓబులపతి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో రూ.3 కోట్లతో సీసీరోడ్డు, డ్రైన్‌లు నిర్మిస్తున్నామన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సహకారంతో పుట్టపర్తిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ సూర్యాగౌడ్, నాలుగో వార్డు కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి, ప్రముఖ వైద్యుడు గోపాల్‌రెడ్డి, కాంట్రాక్టర్ విశ్వనాథ రెడ్డి, రాఘవయ్య, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మేదర కేశప్ప, గంగిశెట్టి, ఈడిగ వెంకటరాముడు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గెలుపోటములు సమానం

బత్తలపల్లి: క్రీడా పోటీలలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు బోయపాటి అనంతబాబు, రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అనంతసాగరంలో సాయినాథ్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. విజేత అనంతసాగరం జట్టుకు రూ.20,116 నగదుతో పాటు ట్రోఫీని, రన్నర్‌గా నిలిచిన మాల్యవంతం జట్టుకు రూ.10,116 నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు.

పుట్టపర్తి సీఐగా రాగిరి రామయ్య

కొత్తచెరువు: పుట్టపర్తి రూరల్ నూతన సీఐగా రాగిరి రామయ్య సోమవారం బాధ్యతలు తీసుకొన్నారు. ముందుగా ఎస్పీ మాధవరెడ్డిని ఆయన కలిశారు.

రేపు వాహనాల వేలం

నల్లచెరువు: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం వేలం నిర్వహించనున్నట్లు ఎస్సై వరలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

ఆర్థిక సాయం అందజేత

బత్తలపల్లి: ఘర్షణలో తీవ్రంగా గాయపడిన మండల నరసింహులుకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు ఉప సర్పంచు కోటి గోపీనాథ్ అందజేశారు. సోమవారం బెంగుళూరుకు వెళ్లి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరసింహులు భార్య హోసూరమ్మకు నగదు అందజేశారు.

బీజేపీ కార్యదర్శిగా రమేష్‌బాబు

కదిరి అర్బన్: బీజేపీ జిల్లా కార్యదర్శిగా కదిరికి చెందిన రమేష్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథికి రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

మాన్యం భూమిని పరిరక్షించాలి

తలుపుల: ఏటి గంగమ్మ మాన్యం భూమిని పరిరక్షించాలని భక్తులు కోరారు. సోమవారం తహసీల్దార్ మునిస్వామికి వినతిపత్రం అందజేశారు.

'కార్పొరేట్'కు దీటుగా ప్రభుత్వ విద్య







బత్తలపల్లి: విద్యార్థులకు ప్రశంసాపత్రం అందిస్తున్న సర్పంచ్ వరలక్ష్మి, కదిరిలో ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహకం పంపిణీ, అమడగూరులో..

తాడిమర్రి: వేల రూపాయల ఫీజులు తీసుకుని విద్యనందించే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలల విద్య లభిస్తోందని సర్పంచ్ వడ్డి లావణ్య పేర్కొన్నారు. మండలంలో కునుకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లక్ష్మయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదో తరగతిలో 519 మార్కులు సాధించిన జె.అమర్‌నాథ్‌కు రూ.3 వేలు, 512 మార్కులు సాధించిన ఎస్.యామినికి రూ.2 వేలు, 511 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన వి.భాగ్యలక్ష్మీకి రూ.1,000 నగదు బహుమతులతో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్.పెద్దన్న, పాఠశాల కమిటీ టి. చైర్మన్ కాటమయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, గోవిందప్ప, సాధిక్, ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.

'ఆణిముత్యాల'కు సత్కారం

ముదిగుబ్బ: ముదిగుబ్బ బాలికోన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సహస్ర, గీత, కీర్తనకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ లక్ష్మీదేవి, చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్ ఎస్‌కె ఎస్తేర్ రాణి, చంద్రాయుడు, సుధాకర్‌లు హాజరయ్యారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పీడీ రేఖ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు మండలంలో..

నల్లచెరువు: దేవిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో భాగంగా కె.నవ్యశ్రీ, ప్రియాంక, శ్రీ రోజాకు ప్రిన్సిపాల్ రాణాప్రతాప్ నాయక్ ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను ప్రదానం చేసారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ రమణారెడ్డి పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, నాయకులు శంకర్ నాయుడు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మహబూబ్ బాష ఉన్నారు.

కదిరి అర్బన్: వీవర్స్ కాలనీలో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. 34వ వార్డు కౌన్సిలర్ గిరిజమ్మ, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కవితమ్మ హాజరై ఉత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను దుశ్శాలువాతో సన్మానించి మెడల్, నగదు ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమడగూరులో..

అమడగూరు: విద్యార్థుల భవిష్యత్తును ప్రామాణికంగా తీసుకున్న ప్రభుత్వం వారిని మరింత ప్రోత్సహించడానికి జగనన్న ఆణిముత్యాలను తెచ్చిందని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, దొడ్డెప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకే..

బత్తలపల్లి: ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం చేపట్టిందని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, సంజీవపురం సర్పంచు కమతం వరలక్ష్మీ, నాయకులు బండి వీరనారప్ప అన్నారు. మండలంలోని సంజీవపురం వద్దనున్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందించారు. కేజీబీవీలో బి.గాయిత్రి, కె.హరిత, యస్.మీనాక్షి, రామాపురంలో ఆకాష్, అలేఖ్య, అనూషలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఓ గుల్జార్, సిబ్బంది, రామాపురం హెచ్ఎం వెంకటనాయుడు, తదితరులున్నారు.

ఓడీసీలో..

ఓడీ చెరువు: గౌనిపల్లి ప్రభుత్వ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రంతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందచేశారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సర్పంచు వెంకటరమణ విద్యార్థులకు అందజేశారు. అశ్వనికి గోల్డ్‌మెడల్‌తో పాటు రూ.3 వేల నగదు, గణేష్‌కు రూ.2 వేలు, కార్తీక్‌కు రూ. వెయ్యి నగదు అందజేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ కేశప్ప, సీఆర్‌పీ వెంకటేష్ పాల్గొన్నారు.

తలుపులలో..

తలుపుల: పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను పాఠశాలల్లో అందజేశారు. తలుపుల ప్రభుత్వ హైస్కూల్, ఉబ్బరవాండ్లపల్లి స్కూల్, కేజీబీవీలో విద్యార్థులకు ఆణిముత్యాలు ప్రోత్సాహకాలను ఎంపీపీ రఫినాయక్, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణరెడ్డి, పయాజ్ అహమ్మద్, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డికే బాబు(క్రిష్టారెడ్డి), టోపీరమణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహం

కనగానపల్లి: పరీక్షల్లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్లో సోమవారం పదో తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆణిముత్యాలు కింద ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొని, ప్రతిభాపురస్కారాలు అందించారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాలలోని 22 మంది విద్యార్థులకు ఆణిముత్యాలు కింద పురస్కారాలు, నగదు అందజేస్తున్నట్లు ఎంఈఓ అరుణమ్మ తెలిపారు. కార్యక్రమంలో దృశ్య కళల స్టేట్ డైరెక్టర్ ప్రభాకర్, స్థానిక సర్పంచ్ అంకె పరిమళ, ప్రిన్సిపాల్ రవికిరణ్, ఎస్ఓ నరసమ్మ, హెచ్ఎం లక్ష్మిదేవి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు నాగముని, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కగనానపల్లి: ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎంఈఓ-2ల బాధ్యతల స్వీకరణ

చెన్నేకొత్తపల్లి: మండల విద్యాధికారి–2గా ప్రసన్న కుమార్ నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎమ్మార్సీ సిబ్బంది రామసుబ్బారెడ్డి, వెంకటేష్, శివారెడ్డి, శివయ్య, నరసింహులు ఆయనకు స్వాగతం పలికారు.

ముదిగుబ్బ: మండల నూతన ఎంఈఓ–2గా జి. రమణప్ప సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయనకు ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. అందరి భాగస్వామ్యంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తానని రమణప్ప తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫకృద్దీన్, ఈశ్వరయ్య, సత్యనారాయణ, రామక్రిష్టారెడ్డి, శంకర్, రఫీ, గౌడ్, కుమార్, నరసింహులు, షబ్బీర్, నాగేంద్ర, కుల్లాయప్ప, నాగరాజు, వెంకటేష్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ఎంఈఓగా ప్రసాద్..

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి ఎంఈఓ–2గా ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సన్మానించిన వారిలో నాగరాజు, రామమోహన్, శ్రీనివాసులు, రవి ఉన్నారు.

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఎంఈఓగా గోపాల్‌నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఉన్న సుధాకర్‌నాయక్ నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అంతకుముందు ఆయనకు ఎమ్మార్సీ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

తాడిమర్రి: మండల విద్యాశాఖాధికారి– 2గా ఎం.వెంకటేశులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ ఎం.కృష్ణమోహన్ సమక్షంలో విధుల్లో చేశారు. ఎంఈఓతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస కిరణ్, సంధ్య, సీఆర్పీలు గోపాల్‌రెడ్డి, ఆనంద్‌లు ఆయనకు స్వాగతం పలికారు.

బత్తలపల్లి ఎంఈఓగా సుధాకర్‌నాయక్..

బత్తలపల్లి: బత్తలపల్లి మండల రెండవ ఎంఈఓగా సుధాకర్‌నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీల్లో భాగంగా ఆయనను ఇక్కడికి కేటాయించారు. ముదిగుబ్బ మండల విద్యాధికారిగా పని చేస్తూ బత్తలపల్లి మండలానికి నూతనంగా కేటాయించడంతో మండల విద్యాధికారిణి చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ధర్మవరం ఎంఈఓ గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.